RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 09 గురువారం సంపుటి : 28 సంచిక : 112



2లో

## త్రిపురాంతకం మండల వైసీపీ కి షాక్

- 25 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

# రైతు మహిళా పక్షపాతి మన సీఎం జగనన్న



## - ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి

అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్రంలో సంక్షేమ పథకాల ఒరవడి కి శ్రీకారం చుట్టిన జగనన్న రైతు, మహిళా పక్షపాతి అని గిద్దలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం తమ్మలపల్లి పంచాయతీ త్రిపురాపురంలో ఆయన బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మీ బిడ్డగా మీ ఇంటి వద్దకు వచ్చాను నన్ను ఆశీర్వదించండి అని ఓటర్లను అభ్యర్థించారు. కేపీ నాగార్జున రెడ్డి అనే నాకు ఫ్యాన్ గుర్తుపై ఒక ఓటు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఒక ఓటు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కొనసాగేందుకు జగనన్న ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రచారంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోండి

- పోలీసుల బలగాలతో కావాతు నిర్వహించిన డి ఎస్ పి



అగ్ని న్యూస్, కొమరోలు: ప్రజలే తమ నేతలను స్వయంగా ఎన్నుకొనే అమూల్యమైన అవకాశాన్ని భారత రాజ్యాంగం ఓటు ద్వారా మనకు కల్పించింది అని మార్కాపురం డీఎస్పీ బాల సుందర్ రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ, శాసనసభ కు మే 13 న ఎన్నికలు జరుగుతున్నాయి కనుక మండలం లోని సమస్యాత్మక గ్రామాలైన ముత్రాసుపల్లి, హోసనాపురం,

## చలమన్నకి కోపం వచ్చింది..!

## - దెబ్బకు దెబ్బ తీర్చుకుంటున్నారు..!



2లో

అగ్ని న్యూస్, పెద్దారవీడు: ఎప్పుడు నవ్వుతూ కనపడే జెడ్పిటిసి ఏరువా చలమారెడ్డి కి ఒక్కసారిగా కోపం వచ్చింది. గత సర్పంచ్ ఎలక్షన్ లో కొంతమంది నాయకులు జడ్పిటిసి చలమారెడ్డి ని సొంత గ్రామంలో ముందు మెజార్టీ తెచ్చుకోవాలని, తర్వాత మండల నాయకత్వం చేయాలని గుసగుస లాడడంతో.. ప్రిస్టేజ్ గా తీసుకున్న చలమారెడ్డి, మండలంలోనివైడిపాడు పంచాయితీ లో అంతా తనై ప్రచారం చేసి సర్పంచ్ అభ్యర్థి బలుసుపాటి లుదియా నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని తన సత్తా ఏంటో

# త్రిపురాంతకం మండల వైసీపీ కి షాక్

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలోని ముడివేముల పంచాయతీ బాపనపల్లి గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు యర్రగొండపాలెంనియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర, మండల అధ్యక్షులు మేకల వలరాజు సమక్షంలో  బుధవారం టిడిపిలో చేరారు.వారికి మన్నే రవీంద్ర, వలరాజు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని మన్నే రవీంద్రతెలిపారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో మీరంతా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ఎరిక్షన్ బాబు ను, ఎంపీగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోండి

**మొదటి పేజి తరువాయి**

కొమరోలు అల్లినగరం గ్రామాల్లో బి ఎస్ ఫ్ జవాన్ లతో కావాతు నిర్వహించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మీకు సేవచేసే నాయకుల్ని ఎన్నుకోవచ్చు అని,  పోలింగ్ రోజున అందరికీ అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

# చలమన్నకి కోపం వచ్చింది..!

**మొదటి పేజి తరువాయి**

చాటి చెప్పిన జడ్పిటిసి కి మరోసారి తన సత్తా చాటుకునే టైం వచ్చింది.సాధారణంగా వైడిపాడు పంచాయతీలోనీ వైడిపాడు, కర్రోలా గ్రామలలోనీ ప్రజలకు చలమారెడ్డికి ప్రత్యేక సంబంధాలు ఉన్నాయి. పార్టీలకు అతీతంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు  చలమారెడ్డి చేపట్టారు. విషయానికొస్తే గత మూడు రోజుల క్రితం టిడిపి నాయకులు ,10 వైసిపి కుటుంబాలను టిడిపిలోకి చేర్పించడంతో ఒక్కసారిగా జెడ్పిటిసి చలమారెడ్డి కి ప్రిస్టేజ్ విషయం అయింది..అంతే ఆయనకి కి మరోసారి తన సత్తా చాటుకునే టైం రావడంతో  సర్పంచ్ బలుసుపాటి లుదియా నాగరాజు తో కలిసి 25 టీడీపీ, కాంగ్రెస్ కుటుంబాలను వై పాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో వైసిపి పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్పించారు ..మొత్తం మీద ఎప్పుడు  నవ్వుతూ సరదాగా ఉండే చలమారెడ్డి... చీమ కథ లా..నా పుట్టలో వేలు పెడితే నేను కుట్టనా అనే చందంగా.. తన గ్రామంలో టిడిపి రాజకీయాలు చేస్తే నేను చూస్తూ ఊరుకుంటానా అనే చందంగా ఉందని పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# గిద్దలూరు నగర పంచాయతీలో 10 రోజులకొకసారి నీటి సరఫరా

## - సిఫార్సుల ద్వారా 20 ట్రిప్పులు పక్కదారి



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీలో  10 రోజులకొకసారి నీటి సరఫరా చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నగర పంచాయతీ అందించే 2 డ్రమ్ముల నీరు సరిపోక ప్రైవేటు ట్యాంకర్ల వద్ద డ్రమ్ము నీరు రూ.50 వంతున కొనుగోలు చేయాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇంటి అద్దెల కంటే వాడుక నీటి కోసం అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం ఇంటికి 4 డ్రమ్ములు లేదా 5 డ్రమ్ములు నీళ్ల కేటాయించాలని కోరుతున్నారు. రోజుకు 10 ట్యాంకర్ల ద్వారా 60 ట్రిప్పులు నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే ఇందులో సిఫార్సుల ద్వారా 20 ట్రిప్పులు పక్కదారి పడుతున్నట్లు వినికిడి. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని ట్యాంకర్లకు ఉచిత సరఫరా అని స్టిక్కర్స్ వేయకుండా బయటి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని, ట్యాంకర్ యజమానులకు అధికారుల వత్తాసు ఉండడంతో అడ్డూ ఆపు లేకుండా పోయిందని సమాచారం.

# పేదల సంక్షేమ పథకాలు ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం

## - 9వ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న వైస్సార్ కాంగ్రెస్



అగ్ని న్యూస్, గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని 9 వ వార్డులో ముద్దర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకొని వెళ్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా  అర్హత కల ప్రతి ఒక్కరికి అందించారని మరల సంక్షేమ పథకాలు అందాలన్నా ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఆలోచించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ సచివాలయ కన్వీనర్ కావేటి ఈశ్వర్ నాయుడు, వైయస్సార్సీపీ నాయకులు పోల పల్లె శివ, స్వామి, అద్దంకి జనార్ధన్, శివ, పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు నాయబ్ రసూల్, గపూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నిండు కుండలా గుండ్ల మోటు



- గుండ్ల మోటు ప్రాజెక్ట్ తూము నుంచి నీరు లీకై వృధాగా పోతున్న నీరు
- కాంట్రాక్టర్స్ లోపమే అంటున్న స్థానికులు

అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని దూర్చింతల తాండ ఎగువనున్న నల్లమల్ల అడవుల్లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గుండ్లమోటు ప్రాజెక్ట్ లోకి నీరు వచ్చి చేరుతుందడంతో ప్రాజెక్టు నిండు కుండలా ఉంది. అయితే తూము ద్వారా వచ్చిన నీరు వచ్చినట్లే లీకవుతోంది.ఇలాగే లీకేజ్ అవుతుంటే వచ్చే వర్షాలకు కూడా నీరు నిల్వ ఉండదని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన గుండ్ల మోటును వెంటనే అధికారులు స్పందించి నీటి లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.

# లో ఓల్టేజ్ తో సతమతమవుతున్న ప్రజలు

## - పెరిగిపోతున్న విద్యుత్ బిల్లులు



అగ్ని న్యూస్, గిద్దలూరు : గిద్దలూరు ప్రజలు లో ఓల్టేజ్ తో సతమతమవుతున్నారు. పట్టణంలో పలు వీధుల్లో నిత్యం లో ఓల్టేజ్ సమస్యతో రాత్రి వేళ శీతలీకరణ యంత్రాలు, ఫ్యాన్లు మొరాయిస్తున్నాయి. గిద్దలూరు నగర పంచాయతీల్లో గృహాలలో ఉదయం నుంచి రాత్రంతా అరకొరగా తిరిగే ఫ్యాన్లు, శీతలీకరణ యంత్రాలతో విద్యుత్ బిల్లులు పెరిగిపోతున్నాయి. గిద్దలూరు లో లో ఓల్టేజ్ సమస్య ఉన్నా విద్యుత్తు శాఖ అధికారులు పరిష్కరించకుండా నిద్ర మత్తులో జోగుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏళ్ల కాలంనాటి విద్యుత్తు తీగలు నిత్యం తెగిపోవడం, చిరుగాలులకు కూడా విద్యుత్తు సరఫరా నిలిచి ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నా మాకేంటి మా జేబులు నిండితే చాలు అన్న రీతిలో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది.

# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం

## - 11 వ వార్డు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న సైకిల్



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని 11 వ వార్డులో కౌన్సిలర్ లొక్కు రమేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకు వెళ్తున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల్లో ఆదరణ వచ్చిందని, ఇటీవల ఎన్నికల సందర్భంగా ఉమ్మడి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పై ప్రజల్లో మంచి స్పందన ఉందని ఎక్కడికి వెళ్లినావార్డులో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి గిద్దలూరులో ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.మే 13 జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ గిద్దలూరు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించి సంక్షేమానికి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు..

# పేదల సంక్షేమ పథకాలు ఒక్క జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం

## - 11వ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న వై సి పి



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో బెల్లం రమాదేవి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకొని వెళ్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా అర్హత కల ప్రతి ఒక్కరికి అందించారని మరల సంక్షేమ పథకాలు అందాలన్న ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆలోచించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరునాగార్జున రెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మే 13 లో జరుగు సార్వత్రిక ఎన్నికలలో అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారితో గెలిపించి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ సచివాలయ కన్వీనర్, వైయస్సార్సీపీ నాయకులు ఓబయ్య, గుల్ల ఓబులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

### సంజీవరాయుని పేట లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన

## కుందూరు కల్పన రెడ్డి





అగ్ని న్యూస్,గిద్దలూరు: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలంలోని సంజీవరాయునిపేట పంచాయతీ పరిధిలోని సంజీవరాయునిపేట ఎస్సీ, బీసీ కాలనీలు, గుర్రాలపాలెం అంకిరెడ్డిపల్లె గ్రామంలో గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పన రెడ్డి ఇంటింటికి తిరిగి వైసీపీ నవరత్నాలు ప్లస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాగార్జున రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల వైసీపీ నాయకులు,సంజీవరాయుని పేట పంచాయతీ వైసీపీ నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చనిపోయిన ప్రతి జీవానికి



## రూ.10 వేల నష్టపరిహారం అందించాలి

అగ్ని న్యూస్,మార్కాపురం: మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో పాటు పిడుగు పాటుకు చనిపోయిన ప్రతి జీవానికి 10 వేల నష్టపరిహారం అందించి పెంపకం దారుల కుటుంబాలను ఆదుకోవాలని ఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మార్కాపురం మండల సంఘం అధ్యక్షులు నక్క గంగరాజు డిమాండ్ చేశారు. బుధవారం నక్క గంగరాజు తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు , బొమ్మనబోయిన శివయ్య ఆధ్వర్యంలో సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి బాధితులతో మాట్లాడారు. మండలంలోని మాల్యవంతునిపాడు గ్రామంలో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో అకస్మాత్తుగా గాలి వాన, ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షానికి రామచంద్ర కోట, ఆకవీడు, గ్రామాల నుండి వలస వచ్చిన కాపర్లు ,మాల్యవంతునిపాడు గ్రామాలకు చెందిన 9 మంది కాపర్లకు సంబంధించిన 60 జీవాలు మృతి చెందడంతో సుమారు తొమ్మిది లక్షల రూపాయలు నష్టం జంగడం చాలా విషాదకరమైన సంఘటన అని వర్షం కురుస్తున్న సమయంలో జీవాలు గ్రామ పొలాల్లో ఉండటం రాత్రిపూట అయినందున రక్షించుకోలేక పోయామని వారు సంఘ నాయకులు ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఒక్క అవకాశం ఇస్తే మార్కాపురం ప్రజల ఋణం తీర్చుకుంటాం

### - ఇంటింటికి ప్రచారంలో కందుల రోహిత్ రెడ్డి



అగ్ని న్యూస్,తర్లుపాడు: ఒక్క అవకాశం ఇస్తే మార్కాపురం ప్రజల ఋణం తీర్చుకుంటామని కందుల రోహిత్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రం తర్లుపాడు గ్రామంలో మైయిన్ బజార్ లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ని గెలిపించాలని కందుల రోహిత్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కెఎన్ఆర్ రెండు పర్యాయాలు ఓడిపోయాడని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించమని, అభివృద్ధి, మార్కాపురం ప్రజలకు అన్ని విషయాలలో అండగా నిలబడతాడని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య, కాళంగి శ్రీనివాసులు, మేకల వెంకట్ యాదవ్, కొలగట్ల కాశీశ్వర రెడ్డి, ఈర్ల కాశయ్య, ఈర్ల శ్రీను,షైక్ ఖాసీంవలి,వనపర్తి నాగేంద్ర, గోసు వెంకటేశ్వర్లు, గోసు నరసింహ జనసేన నాయకులు వెలుగు కాశీరావు, సునీల్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా... వెలుగొండ ప్రాజెక్టు తెదేపా తోనే సాధ్యం



అగ్ని న్యూస్,మార్కాపురం:మండలంలోని దరిమడుగు గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. బుధవారం ఆయన ఎస్సీ పాలెం లోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి బరిలో ఉన్నారని, ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి బరిలో ఉన్నారని వీరి ఇరువురిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. మార్కాపురం జిల్లా కావాలన్నా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని ప్రతి ఒక్కరు కూడా ఒక అవకాశం కందుల నారాయణరెడ్డి కి ఇవ్వాలని ఓటర్లను ప్రార్థించారు. ఈకార్యక్రమంలో జవ్వాజి మల్లికార్జున్ రెడ్డి, నల్లారెడ్డి బ్రదర్స్, ముదిరెడ్డి అశోక్ రెడ్డి, గుమ్మ గంగరాజు యాదవ్, పల్లెబోయిన ఎర్రయ్య యాదవ్, గుమ్మ బాలరాజు, జనసేన నాయకులు కాసిం తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## దరిమడుగు లో బత్తుల సుడిగాలి ప్రచారం



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గ్రామ సర్పంచి బట్టగిరి గౌతమ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు బత్తుల ఫౌండేషన్ చైర్మన్ నాగార్జున రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయనకు అడుగడుగునా హారతులు పలుకుతూ జై జగన్ జై జగన్ అంటూ నినాదాల మధ్య కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పథకాలు ప్రతి ఒక్కరికి మరల చేరాలంటే ప్రతి ఒక్కరూ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. మంచి నాయకుడు సేవ దృక్పథం కలిగిన వ్యక్తి అన్నా రాంబాబు అని,అలాంటి నాయకుడిని మార్కాపురం ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టగిరి శివారెడ్డి,రంగారెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి, ముదిరెడ్డి మల్లికార్జున రెడ్డి, కుందూరు రమణారెడ్డి, బలరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కమలా హ్యాపీ హెూమ్స్ లో ఎన్డీయే కూటమి నాయకుల ప్రచారం



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని కమలా హ్యాపీ హెూమ్స్ నందు బుధవారం ఎన్డీఏ కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి, ఎంపీ గా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## ఉడుముల యూత్ ఆధ్వర్యంలో చినారికట్ల లో ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: కొనకనమిట్ల మండలం  చిన్నారికట్ల గ్రామంలో రెండు రోజు బుధవారం ఇంటి ఇంటికి వెళ్లి ఉడుముల యూత్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, ఉడుముల గురవారెడ్డి ఆదేశాల మేరకు రెండో రోజు ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ లో ప్రచారం నిర్వహించారు . మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ని, ఒంగోలు పార్లమెంట్  ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించి మరల జగన్ అన్నని సీఎం చేసుకొని సంతోషంగా ఉందామని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యకమంలో విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవ రెడ్డి , ఎంపీటీసీ ఉడుముల ధనలక్ష్మి , ఉప్ప సర్పంచ్ బరిగే పెద్దగురువులు , బరిగే ఏడుకొండలు , సిరిగురి పిచ్చరావు ,దేవదానం , సరోజ్ , సోషల్ మీడియా కన్వీనర్ సొంగ శ్రీనాథ్ , ఏలూరి శేషిరెడ్డి ,వైసీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## రాజుపాలెం లో వైకాపా ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఇడుపూరు గ్రామ సర్పంచ్ వెన్నా మహేశ్వరి భర్త సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి  అన్నా వెంకట రాంబాబు,ఒంగోలు పార్లమెంటు వైఎస్సార్సీపీ అభ్యర్థి చేవిరెడ్డి భాస్కర్ రెడ్డి  లను గెలిపించండి అని కోరారు. ఈనెల 13 వ తారీకున జరిగే సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తు పైన వేయవలసినదిగా కోరారు. ఈయన వెంట వైఎస్సార్సీపీ పార్టీ గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. గ్రామంలో ప్రజలు నాయకులకు స్వాగతం పలికి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో  మేము లబ్ధి పొందామని తప్పకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)